రాగిజావపడి విద్యార్థికి తీవ్రగాయాలు

- సర్వేల్ గురుకులంలో దారుణం
- ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతోనే ఘటన !
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

03

అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
మంగళవారం 17, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :268 | పేజీలు :04

ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు

02

ఆటలిక సాగవు

భూభారతి వచ్చేసింది

- పాత చట్టానికి తెలంగాణ సర్కార్ ప్రక్షాళన
- దేశానికి ఆదర్శంగా కొత్త రెవెన్యూ చట్టం..

భూములు ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకుందామంటే ఇక కుదరదు. అధికారులను అడ్డుపెట్టుకొని.. దస్త్రాలు మార్చి దండుకుందామంటే సాగదు. ఒకవేళ అక్రమార్కులతో అధికారులు, సిబ్బంది కుమ్మక్కయినా ఆటలు సాగవు. పకడ్బందీ విధానం.. సరికొత్త నిబంధనలు.. చివరికి అక్రమార్కులకు కొమ్ము కాసిన రెవెన్యూ సిబ్బందినీ కటకటాలకు పంపించేలా, దేశానికే ఆదర్శంగా నిలిచేలా కొత్త రెవెన్యూ చట్టం వచ్చేసింది. గత బీఆర్ఎస్ సర్కార్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ఇక 'భూభారతి'గా మారింది. భూసమస్యల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈమేరకు అసెంబ్లీలో భూదస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం-2024 పేరుతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. చట్టం లక్ష్యాలు, ఉద్దేశాలను మంత్రి సభకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టంలో పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు భద్రతాపరమైన 23 సెక్షన్లను ఏర్పాటు చేశారు. కొత్త చట్టంతో అప్పీల్, ట్రిబ్యునల్‌తో అందరికీ న్యాయం జరిగేలా ప్రత్యేక వ్యవస్థను పొందుపర్చింది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- 23 సెక్షన్లతో కొత్త భూపరిపాలన
- శాసనసభలో ఆర్‌వోఆర్-2024 డ్రాఫ్ట్ బిల్లు..
- ప్రవేశపెట్టిన రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ధరణిని బంగాళఖాతంలో పడేశామంటూ వ్యాఖ్య

ప్రాణం తీసిన రూ.100

- నగరంలో బీహార్ కార్మికుడి దారుణ హత్య
- తక్కువ కూలీకి పని చేస్తున్నాడని కక్ష..
- తోటి కార్మికుడిని ఇనుపరాడ్డుతో కొట్టి చంపిన దుండగులు
- ఎస్ఆర్ఆర్ తోటలో ఘటన..
- ఇద్దరు నిందితుల అరెస్ట్..

02

ప్రధాని, అదానీ పరువు తీస్తుండ్రు..

03

- కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- టీ పీసీసీ ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్

ప్రధాని మోదీ, అదానీ అనుబంధం దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల అంశాలపై ప్రధాని వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ నేతలు ఛలో రాజ్‌భవన్ చేపట్టారు.

-అక్షరదర్బార్, హైదరాబాద్

బుధవారం
18.12.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఆటలిక సాగవు..!

- భూభారతి వచ్చేసింది
- పాత చట్టానికి తెలంగాణ సర్కార్ ప్రక్షాళన
- దేశానికి ఆదర్శంగా కొత్త రెవెన్యూ చట్టం..
- 23 సెక్షన్లతో కొత్త భూపరిపాలన
- శాసనసభలో ఆర్వోఆర్-2024 డ్రాఫ్ట్ బిల్లు..
- ప్రవేశపెట్టిన రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ధరణిని బంగాళఖాతంలో పడేశామంటూ వ్యాఖ్య

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పొంగులేటి

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: భూములు ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకుందామంటే ఇక కుదరదు. అధికారులను అడ్డుపెట్టుకొని.. దస్త్రాలు మార్చి దండుకుందామంటే సాగదు. ఒకవేళ అక్రమార్కులతో అధికారులు, సిబ్బంది కుమ్మక్కయినా ఆటలుసాగవు. పకడ్బందీ విధానం.. సరికొత్త నిబంధనలు.. చివరికి అక్రమార్కులకు కొమ్ముకాసిన రెవెన్యూ సిబ్బందినీ కటకటాలకు పంపించేలా, దేశానికే ఆదర్శంగా నిలిచేలా కొత్త రెవెన్యూ చట్టం వచ్చేసింది. గత బీఆర్ఎస్ సర్కార్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ఇక 'భూభారతి'గా మారింది. భూసమస్యల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈమేరకు అసెంబ్లీలో భూదస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం–2024 పేరుతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. చట్టం లక్ష్యాలు, ఉద్దేశాలను మంత్రి సభకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టంలో పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు భద్రతా పరమైన 23 సెక్షన్లను ఏర్పాటు చేశారు. కొత్త చట్టంతో అప్పీల్, ట్రిబ్యునల్‌తో అందరికీ న్యాయం జరిగేలా ప్రత్యేక వ్యవస్థను పొందుపర్చింది.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆర్వోఆర్ ల తేడా

అంశం	ఆర్వోఆర్ 2020	ఆర్వోఆర్ 2024
వ్యవసాయ భూరికార్డు	ఉంది	ఉంది
ఆభాది నివాసాలు	లేదు	ఉంది
కొత్త ఆర్ఓఆర్	లేదు	ఉంది
పాత ఆర్ఓఆర్	ఉంది	ఉంది
ఆర్ ఓ ఆర్ సవరణ	లేదు	ఉంది
పార్ట్ బి కేసుల పరిష్కారం	లేదు	ఉంది
రిజిస్ట్రేషన్ కామా న్యూట్రిషన్	ఉంది	ఉంది
మ్యూటేషన్ కి విచారణ	లేదు	ఉంది
మార్ట్ గేజ్	ఉంది	ఉంది
కోర్టు ఆర్డర్ తో మ్యుటేషన్	ఉంది	ఉంది
సేల్ సర్టిఫికెట్ మ్యుటేషన్	లేదు	ఉంది
38ఈ, ఓఆర్సీ అసైన్మెంట్ మ్యుటేషన్	లేదు	ఉంది
తప్పుడు మ్యుటేష న్ నియంత్రణ	లేదు	ఉంది
రిజిస్ట్రేషన్ కి ముందు సర్వే సబ్ డివిజన్	లేదు	ఉంది
ల్యాండ్ పార్సిల్ కి యూనిట్ నెంబర్ ఛాన్స్	లేదు	ఉంది
అబాదీ ల్యాండ్ కి పాస్ బుక్	లేదు	ఉంది
అప్పీల్ వ్యవస్థ	లేదు	ఉంది
సాదా బైనామా క్రమబద్ధీకరణ	లేదు	ఉంది
విలేజ్ అకౌంట్ కి పహనీ లింక్	లేదు	ఉంది
ట్రిబ్యునల్	లేదు	ఉంది
పేదలకు ఉచిత న్యాయం	లేదు	ఉంది
సేల్ డెడ్, పాస్ బుక్ లో సర్వే మ్యాప్	లేదు	ఉంది

కోర్టు బాధలకు చెక్

ఇప్పుడున్న ఆర్ఓఆర్ చట్టం ప్రకారం ఒక భూసమస్య రిజెక్ట్ అయితే కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవడం తప్ప ఇంకో మార్గం లేకుండాపోయింది. ఇలా భూముల సమస్యలపై దాదాపు 3 లక్షల దాకా అన్ని స్థాయి కోర్టుల్లో కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. నెలలు, ఏండ్ల తరబడి ఆర్డర్ కోసం ఎదురుచూడటం, కోర్టు ఫీజులు, అడ్వకేట్ ఫీజులకు వేలల్లో, లక్షల్లో ఖర్చుపెట్టుకోవడం పేద రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వం చేసిన తప్పులకు తాము బలవుతున్నామని ఎన్నోసార్లు ఆందోళనకు దిగారు. ఇప్పుడు ఈ సమస్యకు చెక్ పెట్టేలా కొత్త ఆర్ఓఆర్ ముసాయిదాలో ప్రభుత్వం అప్పిలేట్స్ పెట్టింది. తహసీల్దార్లు, ఆర్డీవోలు చేసే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి వివాదాలు వస్తే అప్పీల్, రివిజన్‌కు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. తహసీల్దార్లు, ఆర్డీవోలు తీసుకునే నిర్ణయాలపై అప్పీల్‌ను కలెక్టర్లు లేదా అడిషనల్ కలెక్టర్లకు చేసుకోవచ్చు. ఆ తర్వాత సెకండ్ అప్పీల్‌కు కూడా వెళ్లే వెసులుబాటు కల్పించారు. అయితే, సెకండ్ అప్పీల్ మాత్రం సీసీఎల్ఏకు చేసుకోవాల్సి ఉంటుంది. సాదాబైనామాలను పరిష్కరించే అధికారం గతంలో కలెక్టర్లకు ఉండగా, ఈ చట్టం ద్వారా ఆర్డీవోలకు సాదాబైనామాల పరిష్కారం అధికారాలిచ్చారు.

చరిత్రాత్మకమైన రోజు : పొంగులేటి

తెలంగాణ శాసనసభలో భూభారతి బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. భూములు ఉన్న ప్రతీ ఒక్కరికీ పూర్తిగా భద్రత కల్పించే విధంగా కొత్త చట్టం తయారు చేశామని పొంగులేటి తెలిపారు. ధరణి 2020 చట్టం వల్ల లక్షలాదిమంది ప్రజలకు సమస్యలు వచ్చాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో పడేశామన్నారు. భూములను కంటికి రెప్పలా కాపాడే బాధ్యత మా ప్రభుత్వానిదని ఉన్నారు. ప్రజల ఆస్తులకు ఈ చట్టం ద్వారా పూర్తి భద్రత లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే ఇండ్లు ఉన్న స్థలాలకు ఏ రకమైన టైటిల్ ఉండదని, గ్రామ కంఠాలకు పరిష్కారమార్గం ఈ చట్టంలో పొందుపరిచామని తెలిపారు. ఈ రోజు చరిత్రాత్మకమైన రోజు. భుమి ఆత్మగౌరవంతో బతికే అవకాశం ఇస్తుందని ధరణితో రైతులు ఇబ్బంది పడ్డారని, లోప భూయిష్టమైన 2020 ఆర్వోఆర్ చట్టాన్ని రద్దు చేశామని, కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నాం అని మంత్రి పొంగులేటి చెప్పారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రభాకర్ రెడ్డి

ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా పోటీలు

అక్షరదర్బార్, హన్మకొండ: తెలంగాణ సీఎం కప్ సందర్భంగా హన్మకొండ జిల్లాస్థాయి బ్యాడ్మెంటన్ షటిల్ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ బ్యాడ్మెంటన్ సంఘ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై క్రీడారులను పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో గ్రామ, మండల స్థాయిలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన మొత్త 39 మందిని రాష్ట్ర స్థాయికి జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కోచ్ కూరపాటి రమేశ్, జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా పరామర్శ.

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ వాస్తవ్యులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు లక్ష్మీ సోమవారం మృతి చెందగా బుధవారం పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయ పాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, బిఆర్ఎస్ నాయకులు హమీద్ రాజా, శనిగిరపు నవీన్, నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసిన దాతలు

కస్తూర్బా గురుకులంలో విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

అక్షర దర్బార్, నల్లబెల్లి : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థినులకు ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల సహకారంతో బుధవారం వరంగల్ జిల్లా జీసీడీవో ఫ్లోరెన్స్ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, అడ్డ రాజు, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన రూ.100

- నగరంలో బీహార్ కార్మికుడి దారుణ హత్య
- తక్కువ కూలీకి పని చేస్తున్నాడని కక్ష..
- తోటి కార్మికుడిని ఇనుపరాడ్లతో కొట్టి చంపిన దుండగులు
- ఎస్ ఆర్ ఆర్ తోటలో ఘటన..
- ఇద్దరు నిందితుల అరెస్ట్..

అక్షరదర్బార్, వరంగల్: నగరంలో దారుణం వెలుగుచూసింది. కూలీ పనుల్లో 100 రూపాయల వ్యత్యాసం ఓ వలస కార్మికుడి ప్రాణాలు మింగేసింది. వంద రూపాయల కోసం తోటి కార్మికుడిని ఇనుపరాడ్లతో కొట్టి చంపారు భవన నిర్మాణ కార్మికులు. స్థానికుల సమాచారం మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలోని ఎస్ ఆర్ ఆర్ తోటలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన దిల్ ఖుషి కుమార్ (18) కొన్నేళ్ల క్రితం తన సోదరుడు దూల చంద్, పవన్‌తో వరంగల్ నగరానికి వచ్చాడు. భవన నిర్మాణ రంగంలో కూలీగా పనిచేస్తున్నారు. వీళ్ళు వంద రూపాయలు తక్కువ కూలీకి పనిచేయడం వల్ల స్థానికులకు ఉపాధి దొరకడంలేదు. ఈ క్రమంలో దిల్ ఖుషి కుమార్‌కు స్థానికులైన ప్రశాంత్, నగేష్ అనే ఇద్దరితో తగాదాలు జరిగాయి. ఎక్కడి నుండో వచ్చి మాపై పెత్తనం చెలాయించడం ఏంటని భావించిన ఆ ఇద్దరు కూలీలు అతనితో గొడవపడ్డారు. తమతోపాటే సమానంగా పనిచేయాలని తక్కువ ధరకు పనిచేయవద్దని సూచించారు. మాట మాట పెరగడంతో ఒంటరిగా ఉన్న దిల్ కుష్ కుమార్పై దారుణానికి ఒడిగట్టారు. నిద్రిస్తున్న యువకుడి తలపై ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేశారు. కూలీ పనుల్లో స్థానికులు, స్థానికేతరులు గొడవే వీరి మధ్య చిచ్చుపెట్టి వంద రూపాయలు చివరకు ఓ నిండు ప్రాణం బలి తీసుకుంది.

చలో రాజ్ భవన్ ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- టీ పీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్

ప్రధాని, అదానీ దేశం పరువు తీస్తుండ్రు..

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రధాని మోదీ, అదానీ అనుబంధం దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మణిపూర్ అల్లర్లు, అదానిపై వచ్చిన ఆర్థిక అవకతవకల అంశాలపై ప్రధాని వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ నేతలు ఛలో రాజ్‌భవన్ చేపట్టారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్‌కు భారీ ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లారు. ఈసందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్ తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు భైఠాయించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారని మండి పడ్డారు. అదానీ, ప్రధాని కలిసి దేశ పరువు తీశారని విమర్శించారు. జేపీసీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ విషయంలో ప్రధానిని అడిగినా, కడిగినా కనీసం మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం రోడెక్కుతా మని.. చట్ట సభల్లో నిరసన తెలియచేస్తామని స్పష్టం చేశారు. ''బీఆర్ఎస్ సన్నాసులు ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తారు అని అంటున్నారు. నేను చేయను. మీరు చేయండి. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల వైపా? అదానీ ప్రధాని వైపా కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత చెప్పాలి. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం బయపడుతోంది'' అంటూ రేవంత్ మండిపడ్డారు.

రాగి జావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

- సర్వేల్ గురుకులంలో దారుణం
- ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతోనే ఘటన !
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

అక్షరదర్బార్, యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురం మండలం సర్వేల్‌లోని గురుకులంలో దారుణ ఘటన జరిగింది. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శివరాత్రి శామ్యూల్ అనే విద్యార్థి అల్పాహార సమయంలో విద్యార్థులందరికీ రాగిజావ పోసేందుకు గిన్నెను పైకి ఎత్తాడు. దీంతో ఒక్కసారిగా గిన్నె కాళ్ళ మీద పడి తీవ్ర గాయాల య్యాయి. వెంటనే హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనలో శామ్యూల్ తో పాటు మరో ఇద్దరు కూడా గాయపడినట్లు తెలుస్తోంది. విద్యార్థులకు వడ్డించాల్సిన వంట మాస్టర్లు ఉండగా ఎనిమిదవ తరగతి విద్యార్థులతోనే నిత్యం వడ్డించడంతోనే ఈ సంఘటన చోటుచేసుకుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపించారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అవార్డు అందుకుంటున్న నార బాలయ్య

నార బాలయ్యకు సేవారత్న అవార్డు

అక్షర దర్బార్ మల్హార్ : మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన నార బాలయ్య జాతీయ సాహిత్య సేవారత్న అవార్డును అందుకున్నట్టుగా బిఎస్ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవార్డ్ కమిటీ నేషనల్ కమిటీ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా బుధవారం ఢిల్లీలో అవార్డ్ అందుకున్నట్లుగా తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆల్ ఇండియాలోని 27 రాష్టాల నుంచి సుమారు వెయ్యిమంది డెలిగేట్స్ హాజరునున్నట్లుగా తెలిపారు. బాలయ్య సేవరత్న అవార్డు తీసుకోవడంపై పలువురు అభినందించారు.

గేదెలకు చికిత్స చేస్తున్న రాఘువ

కృత్రిమ గర్భధారణతో ఆడ సంతానోత్పత్తి

పశుగణన అభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ రాఘువ

అక్షర దర్బార్, మహాదేవపూర్: కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడదుడలు జన్మిస్తాయని కరీంనగర్ జిల్లా పశు గణన అభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ రాఘువ అన్నారు. బుధవారం మండలంలోని బెగ్లూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడదూడలు జన్మిస్తాయని దానితో పాడి పెరుగుతుందని 90% ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని దాని విలువ 675 రూపాయలు కాగా పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు రాజబాబు, ముధసిర్, బాలయ్య, పోషాలు, కిషన్ రావు, నాగరాజు, సిబ్బంది లక్ష్మణ్ పాల్గొన్నారు.

మధుకు నేషనల్ కళారత్న అవార్డు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ న్యూఢిల్లీలో జరిగిన టువంటి నేషనల్ అవార్డుల ప్రధానోత్సవం లో మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన డోల్ వాయిద్య కారుడు చిలుముల మధుబాబుకు కళా రంగంలో బెస్ట్ డోల్ వాయిధ్యకారునిగా నేషనల్ కలారత్న అవార్డు లభించింది. నేషనల్ కళారత్న అవార్డు అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మధుకు అవార్డును అందజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన మధు తనదైన ముద్రతో అంచె లంచెలుగా ఎదిగి అవార్డునందుకోవటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేషనల్ కళారత్న అవార్డు అందుకుంటున్న మధు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నర్సింహులపేట ఎస్సై సురేష్

అక్షర దర్బార్ నర్సింహులపేట : ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల నర్సింహులపేట, గూడూరు మండల కేంద్రాల్లో సైబర్ నేరగాళ్ల ఘరానా మోసాలు బయటపడ్డా యని, ఏఎస్ఐనంటూ పోన్ చేసి డబ్బులు పోన్ పే చేయించుకున్న ఘటనలు వెలుగు లోకి వచ్చాయని, ప్రజలు పోలీసులమని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే, వెంటనే 1930 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై సురేష్ కోరారు.

మృతుల కుటుంబాలకు 'బొంపల్లి' పరామర్శ

అక్షరదర్బార్, పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జునతో కలిసి ఆయన గోపనపల్లి గ్రామంలో ఆకస్మికంగా మరణించిన నాంపల్లి దువ్వయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. అనంతరం గ్రామంలో బాద నరసింగ రావు, అనపర్తి కొమ్మాలు కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కారింగుల రాము వర్కల కిరణ్, ఎండీ మహబూబ్ పాషా, బెల్లం కుమారస్వామి, గుడి చైర్మన్ బెల్లం రాజు, ఆకుల సతీష్, గొల్లపెల్లి తిరుపతి, శ్రీధర్, గోరంట సావిత్రి, నాంపల్లి అశోక్, భిక్షపతి, దేశాయ్, జన్ను నరసయ్య, పునా సుధాకర్, గొల్లపల్లి యాదగిరి, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఆలీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, సల్ల వెంకన్న తదితరులున్నారు.

18 ధాన్యం బస్తాలు చోరీ..

వసంతాపూర్ గ్రామంలో ఘటన

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని వసంతా పూర్ గ్రామానికి చెందిన ఓదెల సదాశివ శంకర్ కు చెందిన వరి ధాన్యం బస్తాలు చోరీకి గురైనట్లు ఎస్సై పర మేశ్వర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓదెల సదాశివశంకర్ తనకున్న ఇరవై గుంటల భూమిలో వరి వేసి ఈనెల 16న కోత కోశాడు. ఈ క్రమంలో 18 బస్తాల్లో వడ్లు నింపి మరుసటి రోజు తీసుకె ళ్లేందుకు పొలం వద్ద ఉంచి ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో మరుసటి రోజు వడ్లు తీసుకెళ్లేందుకు పొలం వద్దకు వెళ్లి చూడగా 18 ధాన్యం బస్తాలు కనిపించలేదు. దీంతో చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితుడు శాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్సై పరమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపరు. కాగా, చోరీకి గురైన వరి ధాన్యం విలువ సుమారు రూ.27వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

పట్టా చేయించిందే పుట్ట మధు

- బీఆర్ఎస్ పార్టీ నాయకులే సిమెంట్ కంపెనీ కి రిజిస్ట్రేషన్ చేశారు
- మంత్రి కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- పుట్ట మధు ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్,మహాదేవపూర్: డెక్కన్ సిమెంట్ కంపెనీకి పలిమెల మండలంలోని 102 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ పై రోజురోజుకు రాజకీయ రంగు పులుముకుంటుంది. మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన ఆరోపణలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. కాటారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు మహాదేవపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ లు మహాదేవపూర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ. పుట్ట మధుకర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే పలిమెల భూములను బడా బాబులకు రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు కుటుంబంపై లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. డెక్కన్ సిమెంట్ కంపెనీకి.. మంత్రికి, మంత్రి సోదరుడు శ్రీనుబాబుకి ఎలాంటి లావాదేవీలు లేవని తెలిపారు. సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, కాంగ్రెస్ పార్టీయూత్ జిల్లా అధ్యక్షుడు విలాస్ రావు, యూత్ నాయకుడు అశోక్,కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావు, అశ్రార్, శ్రీనివాస్ రెడ్డి,రామ్మోహన్, వరప్రసాద్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి

'స్థానిక' పోరులో సత్తా చాటాలి : సీపీఐ

అక్షర దర్బార్,కేసముద్రం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చాటాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో సీపీఐ మండల విస్తృత స్థాయి సమావేశం కాసు సాయి చరణ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో,ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తోందని ఆరోపించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, కముటం ఉపేందర్,గుండెల కొమరయ్య,గుండు సోమయ్య,అందె గురువయ్య,ఎస్ కే ఇమామ్,రవి, తదితరులు పాల్గొన్నారు.

చలో రాజ్ భవన్ లో పాల్గొన్న చైర్ పర్సన్ సోదా

చలో రాజ్ భవన్ నిరసనలో మున్సిపల్ చైర్ పర్సన్

అక్షర దర్బార్, పరకాల : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసీసీ పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ హైదరాబాద్ లో చేపట్టిన చలో రాజ్ భవన్ ర్యాలీలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, దర్న వేణు, మెరుగు శ్రీశైలం, మహమ్మద్ రిజ్వి, పసుల భద్రయ్య, బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగింపు

అక్షర దర్బార్ ఎఫెక్ట్..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని స్థానిక పాత ఏటీఎం సెంటర్, పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఫ్లెక్సీ లో దేవాదాయ శాఖ మంత్రి ఫొటోతో పాటు స్థానిక నేతల ఫొటోలు లేవని "ఇదేం ఫ్లెక్సీ" అనే కథనం అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితం అవడంతో స్పందించిన ఆలయ కమిటీ బుధవారం ఆ ఫ్లెక్సీలను తొలగించింది. నిజాలు నిర్భయంగా రాస్తూ స్థానిక సమస్యలను తెలియపరుస్తున్న 'అక్షర దర్బార్' పత్రికకు స్థానిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్

నిరసన తెలుపుతున్న బీఎస్ఎస్ నాయకులు

అక్షర దర్బార్, శాయంపేట : పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానించడం దుర్మార్గమని, తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. పార్లమెంటు సమావేశంలో అంబేద్కర్ పై చేసిన విమర్శలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బహుజన నాయకులు మారపెల్లి విజయ్ కుమార్, మారపెల్లి సుధాకర్, బి ఎస్ ఎస్ పరకాల డివిజన్ కన్వీనర్ బోల్లపెల్లి ప్రసాద్, పుల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

ఇరుముడిలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు బుధవారం ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, వాటిని ముందుకు తీసుకెళ్లడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిండి ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మహత్తరమని అన్నారు. మహోత్సవంలో అయ్యప్ప స్వామి భక్తులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహాదేవ పూర్ మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మండల కేంద్రంలోని గంజి గంగమ్మ ఇంటి నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుని వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో 2500 మంది లబ్ధిదారులను సర్వే చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, ఎంపీవోలను సంప్రదించాలని సూచించారు. అనంతరం పట్టు పరిశ్రమ శాఖ ఆఫీసును పరిశీలించి పట్టు పరిశ్రమ గురించి అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కృష్ణ ప్రిన్సిపాల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట: నిష్పక్షపాతంగా ఉంటూ మండల ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్సై పరమేశ్వర్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కోరారు. బదిలీలలో భాగంగా శాయంపేట నూతన ఎస్సైగా పరమేశ్వర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయేకులతో కలిసి బుచ్చిరెడ్డి ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్ ,చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, చింతల రవిపాల్, లాడే రాజ్ కుమార్, మార్కండేయ, వరదరాజు, సతీష్, వీరన్న, విష్ణు, అశోక్, కుమారస్వామి పాల్గొన్నారు.

నూతన ఎస్సై పరమేశ్వర్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు